సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4
బుధవారం 18 మార్చి 2026

## రాష్ట్ర బాలహక్కుల కమిషన్ మెంబర్తో... అనంత టిడిపి అగ్రనేతలు.

అనంతపురం మార్చి 17 సీమ వార్త.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాల హక్కుల కమిషన్ సభ్యులు గా నియమితులైన సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మురళీమోహన్ ఉమ్మడి అనంతపురం సత్యసాయి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కూచి హరిప్రసాద్ కలిసి మడకచర్ల శుభాకాంక్షలు తెలియజేయడమైనది.



....తమ్ముడు తన వాడే... ఐతే మాకేంటి..!!....తమ్ముళ్ళ మధ్య తాగదా తెచ్చిన....లిక్కర్ లెక్క.

లక్షలు ముడుపులు తీసుకున్న వ్యక్తి పేరు రాబట్టడానికి....తెలుగు తమ్ముళ్ల విశ్వప్రయత్నం.

లక్షలు ఇచ్చింది నిజమే... ఆ వ్యక్తి ఎవరనేది మీరే కనుక్కోండి... అవసరమైన సమయంలో బయట పెడతా..??

ప్రభుత్వ అనుమతులు ఇచ్చినా సరే... మీరు "బార్" పెట్టెకి లేదు..?? ఓ వ్యక్తి హుకుం.

....లైసెన్స్ తో ఒక వైన్ షాప్... లైసెన్స్ లేకుండా 100 బెల్ట్ షాప్ లు పెట్టుకోవచ్చా... మందు బాబుల సూటి ప్రశ్నలు.

ముడుపులు ఇచ్చిన పారిశ్రామికవేత్తతో... ఏర్పాటు చేయబోయే బార్ బిల్డింగ్ లోనే రహస్య మీటింగ్..!!

మా బార్ లో మీ బ్రాండ్ లు మేము అమ్మము... మీకు నష్టం కలగణీయం.. పారిశ్రామికవేత్త హామీ.

బారు ఏర్పాటు అంశం కంటే... లక్షలు కాజేసిన వ్యక్తి పేరు బయటకు రావాలని పట్టు పడుతున్నారా..??

.... పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెడితే వారి కోసం ఎందాకైనా అండగా ఉంటా... ఓ ఎంపీ హెచ్చరిక.



# పారిశ్రామికవేత్త నుంచి...

# లక్షల "పైసా వసూల్"!

గోరంట్ల మార్చి 17 సీమ వార్త.

ఓ పారిశ్రామిక వేత్త నుంచి కూటమి ప్రభుత్వానికి చెందిన ఓ బడా నేత మద్యం వ్యాపారం పేరుతో లక్షలు వసూలు చేసినట్లు తీవ్ర చర్చ సాగుతోంది. అయితే ఆ లక్షలు ఇచ్చిన వ్యక్తి కూటమి ప్రభుత్వానికి సానుభూతి పరుడైనప్పటికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు పొందినప్పటికీ అయితే మాకేంటి అని తరహాలో మద్యం వ్యాపారానికి సంబంధించి ఓ కూటమినేత లక్షల రూపాయలు ఇటీవల తీసుకున్నాడని ఆరోపణలు వినిపిస్తూ కూటమి నాయకుల మధ్యనే చర్చ తీవ్రంగా సాగుతోంది. ఇందుకు నిదర్శనమే గత రెండు రోజుల క్రితం లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చాడని చర్చ సాగుతున్న కూటమి ప్రభుత్వ సానుభూతిపరుడు ఆ పారిశ్రామికవేత్త వద్దకు దాదాపు 20 మంది కూటమి నాయకులు వెళ్లి మీరు చేయబోయే బార్ అండ్ రెస్టారెంట్ ఓపెన్ చేయకూడదని చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం. అయితే మీరు బార్ ఓపెన్ చేస్తే మా వ్యాపారానికి నష్టం వాటిల్లుతుందని వారి మధ్య చర్చ సాగితే మీరు అమ్మే బ్రాండ్లు మేము అమ్మే పరిస్థితి ఉండదని మీకు నష్టం వాటిల్లే విధంగా ఎలాంటి వ్యాపారం చేయమని ఆ పారిశ్రామికవేత్త సర్ది చెప్పినట్లు సమాచారం. అయితే ఆ సమయంలో ఓ వ్యక్తి కలగజేసుకొని నీకు ప్రభుత్వ అనుమతులు ఇచ్చిన కరాకండిగా నువ్వు మా ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ పెట్టడానికి వీలులేదని హుకుం జారీ చేసినట్లు సమాచారం.ఓ ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రభుత్వ నిబంధనల మేరకు బార్ అండ్ రెస్టారెంట్ ఓపెన్ చేసేందుకు దాదాపుగా అన్ని అనుమతులు పొందిన నేపథ్యంలో ఆ సమాచారం తెలుసుకున్న ఆ ప్రాంత మద్యం వ్యాపారి ఆ పారిశ్రామికవేత్తను కలిసి మీరు బార్ అండ్ రెస్టారెంట్ ఓపెన్ చేస్తే మా వ్యాపారం దెబ్బతింటుందని మరో మధ్య వర్తి తో కలసి చర్చించి రాజీలో భాగంగా లక్షల రూపాయలు ఆ పారిశ్రామికవేత్త నుంచి తీసుకున్నట్లు తీవ్ర చర్చ సాగుతోంది. ఈ చర్చకు బలమైన నిదర్శనంగా మద్యం వ్యాపారాలకు సంబంధించిన వ్యక్తులు రెండు రోజుల క్రితం - మిగతా3లో



## మైనార్టీలతో.... నా అనుబంధం మరువరానిది..!!

.....మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

....2,500 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

..... ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా....ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మంత్రి సవిత





పెనుకొండ మార్చి 17 సీమ వార్త.

కూటమి ప్రభుత్వం మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఆదుకుంటోందని మంత్రి సవితమ్మ తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా పెనుకొండలోని పార్టీ కార్యాలయంలో 2500 మంది ముస్లిం సోదర సోదరీమణులకు ూ== చారిటబుల్ ట్రస్ట్ ద్వారా "తోఫా" పంపిణీ చేశారు. అదేవిధంగా ఇఫ్తార్ విందు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు - మిగతా3లో

## చేనేతకు కొత్త దిశ మెగా క్లస్టర్..!!

మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషితో....సరికొత్త చరిత్రలి

8 నెలల్లో ధర్మవరం మెగా క్లస్టర్ ను ప్రారంభిస్తాం -- మంత్రి సవిత




ధర్మవరం రూరల్ మార్చి 17 సీమవార్త :--

ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్పై మంగళవారం చేనేత కార్మికుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవిత, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి , శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ , టెక్స్టైల్ కమిషనర్ రేఖా రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,. తాను ధర్మవరం కూటమి అభ్యర్థిగా వచ్చిన ప్రారంభ దశలో చేనేత రంగంపై పరిమిత అవగాహన ఉన్నప్పటికీ, స్థానిక నాయకులు పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి ఈ రంగంలోని సమస్యలను వివరించారు. చేనేత కార్మికుల - మిగతా3లో

# కానిస్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్
# యూనిట్ అధికారులతో సమగ్ర సమీక్ష.

- పీ4 కార్యక్రమంతో ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు.
- విద్య, ఆరోగ్యం, ఉపాధి -- మూడు రంగాలని సమాన దృష్టితో చర్యలు చేపట్టాలి .
-- సమీక్ష నిర్వహించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.



**ధర్మవరం మార్చి 17, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి అత్యంత కీలకమైన అంశాలపై కానిస్టిట్యుయెన్సీ విజన్ యాక్షన్ ప్లాన్ (సివిఏపి ) యూనిట్ అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ధర్మవరం అభివృద్ధికి ఒక మార్గదర్శకంగా నిలిచేలా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ముఖ్యంగా పీ4 (పి 4) కార్యక్రమం అమలు, బంగారు కుటుంబాల గుర్తింపు ప్రక్రియ, ప్రాజెక్ట్ రిపోర్టుల తయారీ మరియు అమలు దశలపై అధికారులతో లోతైన సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 6,345 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వాటిలో ఇప్పటికే 3,450 కుటుంబాలను 579 మంది మార్గదర్శులు దత్తత తీసుకుని సహకారం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, ప్రతి అర్హత కుటుంబానికి సకాలంలో ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాకుండా సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఒక సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలోని ప్రతి వర్గం ప్రజలు ఒకరికి ఒకరు తోడ్పాటునిస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది అని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో పీ4 కార్యక్రమం భాగంగా సుమారు ?98 లక్షల వ్యయంతో పలు సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధి చేసిన తాగునీటి అందుబాటు కోసం గరిసేనపల్లి, పైపేడు, పిన్నదరి, రేగాటిపల్లి, పోతుకుంట, శివంపల్లి గ్రామాలలో ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ చర్యలు గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంకా అవసరమున్న ఇతర గ్రామాల్లో కూడా త్వరలోనే ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వెల్లడించారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడం తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటని తెలిపారు. అదేవిధంగా విద్యా మరియు ఆరోగ్య రంగాలపై కూడా మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. బత్తలపల్లి జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో ఆధునిక సౌకర్యాలతో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు వంటి ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని వెల్లడించారు. యువత అభివృద్ధి కూడా తమ ముఖ్య లక్ష్యాల్లో ఒకటని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ అవకాశాలను సృష్టించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంతేకాకుండా, సంస్కృతి సేవా సంస్థ ద్వారా బ్యాంకింగ్ కోచింగ్ మరియు ఐఏఎస్ కోచింగ్ వంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతను ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సమగ్ర అభివృద్ధి దిశగా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా బలపరచడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించబడిందని తెలిపారు.

## స్పెల్ బెల్ కాంపిటీషన్లో... నేషనల్ లెవెల్ కి విష్ణు ప్రియ.

.... పాలసముద్రంలోని ప్రవేట్ స్కూల్ విద్యార్థి విష్ణు ప్రియ సాధించిన ఘనత.

.... పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి చేతుల మీదుగా విద్యార్థి కి ఛాంపియన్ ట్రోఫీ మరియు సర్టిఫికెట్ అందజేత.





**గోరంట్ల మార్చి 17 సీమ వార్త:** మండలంలోని పాలసముద్రం గ్రామంలో గల శ్రీ సాయి ప్రతిభ ప్రైవేటు పాఠశాల లో చదివే ఐదవ తరగతి విద్యార్థి విష్ణు ప్రియ స్పెల్ బెల్ కాంపిటీషన్లో నేషనల్ లెవెల్ కి ఎంపికైనట్లు తల్లిదండ్రులు, స్కూల్ హెడ్మాస్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 14 2006న అనంతపురంలో నిర్వహించిన స్పెల్ బెల్ కాంపిటీషన్లో జాతీయస్థాయికి అర్హత సాధించిందని తెలిపారు. ఇందులో భాగంగా జాతీయస్థాయికి ఎంపికైన విష్ణు ప్రియ ను పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి అభినందిస్తూ విద్యార్థికి ఛాంపియన్ ట్రోఫీతోపాటు సర్టిఫికెట్లు అందజేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి విష్ణుప్రియను పాఠశాల అల్లా బకాష్ , పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## మాజీ సైనిక కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం రూరల్ మార్చి17 (సీమవార్త):--** ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండలం, ముష్టూరు గ్రామానికి చెందిన మాజీ సైనికుడు దాసరి నరసింహులు గారి కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.



నరసింహులు గారి కుమారుడు దాసరి రఘువంశి ఫిబ్రవరి 28న బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటనపై సానుభూతి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ సత్య కుమార్ యాదవ్, మంగళవారం ముష్టూరు గ్రామంలోని బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు కలిగించాలని వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దేశానికి సేవ చేసిన మాజీ సైనిక కుటుంబంలో ఇలాంటి విషాదం చోటుచేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. దాసరి రఘువంశి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సమస్యలు తెలుసుకోవడానికి ఆర్బటం లేని ఎమ్మెల్యే పర్యటన

- అందుల భారత క్రికెట్ కెప్టెన్ దీపికకు ఇంటి పట్టా పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే





**అమరాపురం మార్చి 17 సీమవార్త**

అమరాపురం మండలంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హంగు ఆర్భటాలకు తావు లేకుండా ద్విచక్రవాహనంలో మంగళవారం ఇందులో భాగంగాతంబాలహట్టి గ్రామంలో భారత అందుల క్రికెట్ కెప్టెన్ దీపిక కుటుంబానికి మడకశిర ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆమె ఇంటి వద్దకు వెళ్లారు.. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మరియు అందులో క్రికెట్ కెప్టెన్ దీపిక తో కలిసి ద్విచక్ర వాహనంలో విచ్చేసి దీపికకు హేమావతి బీసీ కాలనీ యందు ఐదు సెంట్లు ఇంటి స్థలాన్ని అందజేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం కూడా చేపడతామని ఆయన దీపిక తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ తదితరుల సమక్షంలో ఇంటి పట్టాను అందజేశారు. అదేవిధంగా తంబాలహట్టి గ్రామం నుండి నూతనంగా వేస్తున్న రోడ్డును ఎమ్మెల్యే పరిశీలించారు. హేమావతి గ్రామంలోని దాదాపు 98 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. హేమావతి గ్రామంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ కాలనీ మహిళలు ఎమ్మెల్యేకు విన్నవించారు. తక్షణం టిటిడి ద్వారా దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కేంకేర గ్రామంలో టిడిపి నాయకులు జయకుమార్, శివన్న, గోవిందప్ప, రామచంద్రప్ప, చంద్ర తదితరులు ఎమ్మెల్యేకు సన్మానం చేశారు. అనంతరం మద్దనకుంట గ్రామంలో సందర్శించి గ్రామంలోని ప్రధాన సమస్యలను గ్రామ ప్రజలు మరియు మహిళల తో సమావేశమై తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా గ్రామపంచాయతీలో ఉన్న నిధులను కేవలం త్రాగునీటి కోసమే వినియోగించాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు. ఇంటి పన్నులు కూడా గ్రామ ప్రజలు చెల్లించాలని దీని ద్వారా గ్రామపంచాయతీకి కావలసిన సౌకర్యాలు అందుతాయిన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆలదపల్లి, కనకనపల్లి, ఆరోనపల్లితండా గ్రామాలలో త్రాగునీటి ఎద్దడిపై గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మండలక్లస్టర్ కన్వీనర్ హేమావతి కృష్ణమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడుమద్దనకుంట రఘు, మాజీ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు గొల్లమారనపల్లి రామచంద్రప్ప, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, మాజీ సర్పంచ్ సెకనప్ప, జడ్పిటిసి పిఆర్ నరసింహమూర్తి, మద్దనకుంట పంచాయతీ కన్వీనర్ రవికుమార్, బూత్ కన్వీనర్ ఈరలింగప్ప, నాగరాజు, హేమావతి పంచాయతీ కన్వీనర్ తిప్పయ్య, మాజీ ఎంపీటీసీ శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్ కర గౌడ్, ఎంపిటిసి ఓంకార్ స్వామి, డీలర్ల సంఘం అధ్యక్షుడు హనుమంతరాయ, మహేంద్ర టైల్స్ యజమాని నాగభూషణ్, టిడిపి నాయకుడు గిరీష్, రంగస్వామి, సర్పంచ్ లోకేష్, రఘు,తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుల కోసం లోకాయుక్తను ఆశ్రయించిన సర్పంచ్ లు




**సోమందేపల్లి మార్చి 17 సీమ వార్త :** మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు సకాలంలో బిల్లు ఇవ్వకుండా అధికారులు కాలయాపన చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని మండల సర్పంచ్ లు మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. పంచాయతీ అభివృద్ధి కోసం తామ అప్పులు చేసి పనులు చేపట్టే నెలలు గడుస్తున్న తమకు బిల్లులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని రాజకీయ ఒత్తిళ్లకు తలగ్గి అధికారులు కొంతమంది పనులు చేయటం లేదని కావున విచారణ జరిపి న్యాయం చేయాలని లోకాయుక్త ముందు సర్పంచ్ లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం పంచాయతీ ఖాతాల్లో నగదు ఉన్నప్పటికీ వాటిని డ్రా చేయకుండా అధికారులు అడ్డుపడుతున్నారని కావున తమకు న్యాయం చేయాలని రికార్డు మూలంగా సర్పంచులు లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశిస్తామని ఈ సందర్భంగా లోకాయుక్త అధికారులు తెలిపారు. జూలుకుంట సర్పంచ్ సోమశేఖర్ , సర్పంచ్ రామాంజనేయులు, సర్పంచ్ లలితమ్మ లక్ష్మీనరసప్ప,సర్పంచ్ నిర్మలా శ్రీనివాస్ రెడ్డి, తుంగోడు మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యమే మా ప్రభుత్వ లక్ష్యం.

- వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం.
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్.





**ధర్మవరం మార్చి 17, సీమ వార్త ;** పేద ప్రజల వైద్యం విషయంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజవర్గంలోని మొత్తం 27మందికి గాను రూ.36లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, గతంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా కొంత మందికి మాత్రమే సాయం అందేదన్నారు. కానీ ఇప్పుడు పేదల ఆరోగ్యానికి వైద్య ఖర్చుల కింద అధిక ఖర్చు చేసి ఇబ్బందులు పడుతున్నారని చెప్పగానే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించి.. సాయం చేస్తున్నారన్నారు. ఈ 21నెలల్లోనే నియోజకవర్గంలో మా వైపు నుంచి 360మందికి రూ.2.55కోట్ల రూపాయల సాయం అందిందన్నారు. ఆపద సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గౌనివారిపల్లి లో రైతన్న మీకోసం కార్యక్రమం



**గోరంట్ల మార్చి 17 సీమ వార్త.:** గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి సింగల్ విండో అధ్యక్షులు రవిమోహన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిరుపాల్ నాగభూషణం(స్టోర్ డీ లర్ )మాజీ ఎంపీపీ శ్రీమతి విద్యాధరణి జనసేన అధ్యక్షులు సంతోష్ క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, ఏ ఓ శంకర్ నాయక్,రామకృష్ణ బూత్ ఇంచార్జ్,రాఘువేంద్ర, ప్రభాకర్, శ్రీనివాసులు ఐ శంకర్ మురళి సునీల్ కుమార్ రామకృష్ణ వృషభ దేవుడు రంగప్ప ఆంజనేయులు లక్ష్మీనారాయణ శ్రీశైలం శ్రీనివాసులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఇంటి పన్ను పాత బకాయిలకు 50 శాతము మాఫీ.

మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య.



**ధర్మవరం మార్చి 17 సీమ వార్త ;**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంటి పన్ను, ఆస్తి, కాళీ జాగా పన్నుల విషయంలో 2025-26 సంవత్సరముతో సహా పాత బకాయిలను ఏక మొత్తములో మార్చి 31వ తేదీలోగా చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతము మాఫీ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. కావున పన్ను చెల్లింపుదారులు పై తెలిపిన సదావకాశమును వినియోగించుకొని పన్నులను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడవలనని తెలిపారు. పన్ను చెల్లింపు కేంద్రములలో అన్ని వార్డు సచివాలయము నందు గాని, మున్సిపల్ ఆఫీస్ కలెక్షన్ కౌంటర్ నందు గాని, ఆన్లైన్ నందు గాని చెల్లించవచ్చునని తెలిపారు. ప్రభుత్వ సెలవు దినములలో కూడా పన్నులు చెల్లించ వచ్చునని తెలిపారు. పన్ను చెల్లింపు కేంద్రాలలో ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు స్వీకరించబడునని తెలిపారు.

## పుట్టిన రోజు కానుకగా...వృద్ధులకు అల్పాహారం.



**గోరంట్ల మార్చి 17 సీమ వార్త:** గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి , పల్లవి దంపతుల కుమార్తె జోషిత రెడ్డి జన్మదిన పురస్కరించుకుని మంగళవారం పలు సేవా కార్యక్రమాల నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారి జోషిత పుట్టినరోజు కానుకగా చిలముత్తూరు మండలంలో చిన్నారి జోషిత రెడ్డి చేతుల మీదుగా అరుణోదయ అనాధ ఆశ్రమంలో వృద్ధులకు పాలు బ్రెడ్డు బిస్కెట్లు, పలు రకాల పండ్లు అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నేహా నందిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన కె.ఆర్ తోయేష్ కృష్ణ



**అమరాపురం మార్చి 17 సీమవార్త:** మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన మాజీ వాలంటర్ రంగనాథ్ కుమారుడు కె.ఆర్ తోయేష్ కృష్ణ 2026-27వ విద్యా సంవత్సరమునకు జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించారు. విద్యార్థి కె.ఆర్. తోయేష్ క్రిష్ణ నవోదయ పరీక్షలకు గాను శిక్షణను గుడిబండ మండల కేంద్రంలోని వర్ష సైనిక్ స్కూల్ నందు పొందినట్లు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తెలిపారు. అమరాపురం మండలం హేమావతి గ్రామ పంచాయతీ కెంకెర గ్రామానికి చెందిన కె.ఆర్. తోయేష్ క్రిష్ణ నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, టిచర్ లిఖిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ మూర్తీ, అకాడమిక్ ఇన్స్పెక్టర్ రామాంజినేయులు పాఠశాల సిబ్బంది అభినందించారు, ఈ సందర్భంగా అమరాపురం ఎంపీపీ కెంకెరఈరన్న విద్యార్థిని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీస్సులు అందించారు. అదే విదంగా కెంకెర గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## రైతన్న "మీకోసం" కార్యక్రమం......



**నంబుల పూలకుంట:17( సీమ వార్త):** నంబులపూలకుంట మండలంలోని మర్రికొమ్మదిన్నె గ్రామంలో రైతు సేవా కేంద్రశీలో మండల వ్యవసాయ అధికారి నాగ మధుసూదన్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు



ప్రతిపాదించిన ఐదు పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వ మద్దతు మొదలగు అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశం అయినటువంటి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సహాయంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 90% సబ్సిడీ ద్వారా బిందు సేద్యం, సబ్సిడీపై విత్తనాలు, ఉద్యాన రైతులకు చేయూత, పొలం పిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రికరణ, పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం మొదలగు పథకాలపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ దండే రవి శంకర్, బీసీ అధ్యక్షుడు పాలగిరి మౌలా సాబ్, మాజీ జెడ్పిటిసి అంజనప్ప నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ రెడ్డప్ప, మండల యూత్ కన్వీనర్ బి రాజశేఖర్, కూటమి నాయకులు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మమ్మ

టి. సుండుపల్లి, మార్చి 17 సీమ వార్త



మండల ఎమ్మార్వోగా లక్ష్మమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెవెన్యూ శాఖకు సంబంధించిన సేవలను పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రైతులు ఎదుర్కొంటున్న భూ వివాదాలు, పట్టాలు, రికార్డుల సవరణ వంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీ వినీత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మధు, ఆర్ఐ జ్యోతిర్మయి, వీఆర్వోలు రవి శంకర్, రమణ, నరసింహులు, వీఆర్ఏలు అల్లా బకాష్, రమణ, అలాగే కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేష్ తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దుకాణంలో దొంగతనం చేసిన 6 మంది కి లేడిస్



**ధర్మవరం రూరల్ మార్చి 17 (సీమవార్త):** పట్టణంలోని వాసవి కలెక్షన్స్ అనే దుకాణంలో 18 వేల రూపాయలు విలువ చేసే వస్తువులను మాయమాటలు చెప్పి ఆరు మంది మహిళలు దోచుకు వెళ్లారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగినట్లు దుకాణ యజమాని తెలిపారు. అనంతరం ఏదో వస్తువులు కొనడానికి 6 మంది మహిళలు రావడం జరిగిందని, అటు తర్వాత నచ్చకపోవడంతో వారు వెరి తిరిగి వెళ్లారని తెలిపారు. తదుపరి వస్తువులను తనిఖీ చేసుకోగా, తక్కువ రావడంతో సీసీ కెమెరాలను పరిశీలించడం జరిగిందని దుకాణ యజమాని తెలిపారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు

# అనారోగ్యము తో సర్పంచ్ మృతి

- నివాళులు అర్పించిన మాజీ మంత్రి వైయస్ ఆర్ సీపీ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ సభ్యులు.....
- పెద్ద ఎత్తున తరలి వచ్చిన మండల నేతలు, సర్పంచులు గ్రామస్థులు....

రొద్దం మార్చి 17(సీమవార్త)



మండలం లోని చినమంతూరుగ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి సుబ్బమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందినట్లు కుమారుడు రామచంద్రారెడ్డి తెలియజేయడంతో పెనుకొండ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు మాల గుండ్ల శంకర్ నారాయణ ,మరియు పెనుకొండ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు,జిల్లా ఆర్టీఐ కార్యదర్శి, ఎం.ఎస్.మూర్తి, డీలర్ రవి,రొద్దం ఎంపీపీ తిమ్మయ్య, పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నారు. అదేవిధంగా ఆమె మరణం విన్న తరువాత మండల వైయస్సార్ సీపీ నేతలు, మరియు సర్పంచ్ లు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయితే ఆమె కు వయస్సు 95అలాగే ఆమెకు ముగ్గురు సంతానము కూడా ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఆమెకు కడసారి వీడ్కోలు పలకడానికి
వై యస్సార్ పార్టీ ముఖ్యనేతలు కూడా హాజరైనట్లు గ్రామస్థులు తెలిపారు. ఆమె అంతిమ యాత్రలో గ్రామములోనీ గ్రామస్థులు కన్నీటి పర్యాంత మైనారు. పార్టీలకు అతీతంగా అందరూ ఫోన్ ద్వారా రామచంద్రా రెడ్డి కి ప్రగాఢ సానుభూతి తెలిపినట్లు సమాచారం. అదేవిధంగా మాజీ మంత్రి రఘువీరా రెడ్డి, మరియు ఏ ఐ సీ సీ మెంబెర్ కే టీ. శ్రీధర్ రామాచంద్రా రెడ్డి నీ ఫోన్ ద్వారా పలకరించి మనోధైర్యము చెప్పి ప్రగాడా సానుభూతిని తెలియ జేసినట్లు సమాచారం.

## ధర్మవరంలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయండి

- మంత్రికి వినతి పత్రం అందించిన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు.



**ధర్మవరం రూరల్ మార్చి 17 (సీమవార్త):** ధర్మవరం పోతుకుంట రోడ్డులో నిర్మించిన ఆసుపత్రి భవనంలో రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు



డాక్టర్ నరసింహులు, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ సోనియా, పుల్లయ్య, సూపరిండెంట్ తిపేంద్ర నాయక్ మాట్లాడుతూ ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి ప్రభుత్వం తరపున దాదాపు కోటి రూపాయలతో పాటు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి నుండి 67 లక్షల రూపాయలు విలువ చేసే యంత్ర సామాగ్రిని సరఫరా చేయడం పట్ల మంత్రికి ప్రభుత్వ ఆసుపత్రి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా పోతుకుంట రోడ్డు లోని నిర్మించిన ఆసుపత్రి భవనమును సంపూర్ణముగా పూర్తి చేసి, అందులో 50 పడకల స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన మాత శిశు ఆసుపత్రిని ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. తదుపరి మంత్రి ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ త్వరలోనే మీ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.

## రైతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



**మడకశిర మార్చి 17 సీమ వార్త:** రైతులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్ రాజు తెలిపారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోనిఅగళి మండలం లో ఆకస్మికంగా పర్యటన చేపట్టారు. మండల పరిధిలోని ఏఏ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉన్నదో స్వయానా తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్వయానా ద్విచక్ర వాహనంలో మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి తగు నుండి సమస్యపై ఆరా తీశారు. తాగునీటి ఎద్దడి నెలకొన్న గ్రామాలలో వెంటనే సమస్య సమస్య పరిష్కరించడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు. అనంతరం మండల పరిధిలోనివద్రహట్టి , నందరజానపల్లి గ్రామాల్లో రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొని రైతులకు సలహాలు సూచనలు అందించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కర పత్రాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతోపాటు కుంచితిఒక్కలుగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి సింగల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి, మండల అధ్యక్షుడు కామరాజు, సీనియర్ టిడిపి నాయకుడు జయప్ప, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, వ్యవసాయ అధికారి అధికారులు రైతులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకులపై కేసులు నమోదు చేయడం దారుణం.

మడకశిర మార్చి 17 సీమ వార్త



తిరుపతిలో బీఆర్ నాయుడి శృంగార లీలల ఉదంతం పై బి ఆర్ నాయుడు బస చేసిన హోటల్ దగ్గర టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని శాంతియుత నిరసన చేపట్టిన తిరుపతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై టీడీపీ గుండాలు దాడి చేయడమే కాకుండా వారిపై ఎస్సీ, ఎస్టీ, కేసులు నమోదు చేసిన కారణంగా మంగళవారం పెనుకొండ నియోజకవర్గం, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ సమక్షంలో, హిందూపూర్ ఇంచార్జి దీపికవేణురెడ్డి , మడకశిర, సమన్వయకర్త ఈరలక్కప్ప , ఆధ్వర్యంలో పరిగి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, కురుబ శేషాద్రి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ...

గాండ్లపెంట, మర్చి 17 సీమవార్త...



.చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ.

వేసవిలో ప్రజలకు మంచినీటి దాహార్తిని తీర్చేందుకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయానికి వివిధ రకాల పనుల కోసం వచ్చే ప్రజల కోసం ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహసిల్దారు బాబురావు తెలిపారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజలకు మంచినీటిని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు జాఫర్ వలి, జూనియర్ సహాయలు కిరణ్ కుమార్ ,వీఆర్వోలు చంద్రశేఖర్, రామ్మోహన్, కిష్టప్ప, రమణ, అమీనుల్లా , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న తాగునీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలి. : ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం వద్రహట్టి, నందరజానపల్లి, ఇరిగేపల్లి, ఇరిగేపల్లి ఎస్సీ కాలనీ, హనుమంతన పాళ్యం గ్రామాలలో ఉన్న నీటి సమస్యల గురించి ప్రజల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకొని నీటి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆదేశించారు. వేసవికాలంలో చాలా గ్రామాలలో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడటం తన దృష్టికి వచ్చిందని దానిలోని భాగంగానే ఆకలి మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించడం జరిగిందని ప్రజా ప్రతినిధులు అధికారులు చర్య తీసుకుని గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంటి వక్కలిగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పే స్వామి, సింగల్ విండో అధ్యక్షుడు, కుమారస్వామి, సీనియర్ టిడిపి నాయకులు జయప్ప, శివన్న, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, ఎంపీపీ కామరాజు, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు



**మడకశిర మార్చి 17 సీమ వార్త :**నియోజకవర్గ పరిధిలోని రొళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద వేసవి వేడి దృష్ట్యా ప్రజలకు మంగళవారం త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. కార్యాలయానికి వచ్చే ప్రజలు, రైతులు సిబ్బంది అందరూ ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పట్టు రైతు సంఘం సలహాదారుడు మృతి పట్ల సంతాపం



**మడకశిర మార్చి 17 సీమ వార్త** పట్టు రైతులకు ఈ తోదికంగా సహాయం చేసి నేడు తమ నుండి వేరువైన ఆ సంఘం సలహాదారుడు గంగిరెడ్డి మృతి పట్ల నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు శివం కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. పట్టు రైతు సంఘం సలహాదారుడు గంగిరెడ్డి ఇక లేరు అన్న విషయాన్ని తెలుసుకున్న రైతులు రైతులు, సంతాపం తెలియజేశారు. పట్టు రైతుల కోసం ఉమ్మడిఅనంతపురము జిల్లాలోని అన్ని చెరువులలో నీరు నింపాలని తపించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిగి ,మడకశిర ప్రాంతం చెరువులకు నీటిని తెచ్చి అదేవిధంగా మన పట్టు రైతుల సంఘం సలహాదారుడుగా ఎన్నో మంచి సలహాలు ఇచ్చి మన సంఘాన్ని ముందుకు నడిపించిన నాయకుడు ఈరోజు మనలను వదిలి నింగికేగడం మనందరికీ తీరని లోటు ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. అలాగే వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ఆత్మస్థైర్యం ఇవ్వాలని నాప్రగడ సంతాపం తాలూకా పట్టు రైతుల సంఘం అధ్యక్షుడు సోంకుమార్ రైతులు తెలిపారు.

# విద్యుత్, రహదారులు, సాగునీటిపై సమగ్ర సమీక్ష సమావేశం.. మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం రూరల్ మార్చి 17 (సీమవార్త):** పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ,ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్, వివిధ కీలక శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం అభివృద్ధి దిశగా ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్, ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీ ట్రాన్స్కో, ఇరిగేషన్, హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ వంటి కీలక శాఖల అధికారుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి లోతైన చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మౌలిక వసతులను పునరుద్ధరించడం, కొత్త ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేయడం తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ ఉండదని, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ



కేంద్రాల వరకు నాణ్యమైన రోడ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. నేషనల్ హైవేస్ , ఆర్ అండ్ బి శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి అంతరాయాలు లేకుండా నిరంతర విద్యుత్ అందించేందుకు ఏపీ ఎస్పీడీసీఎల్ మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాను ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఇరిగేషన్ రంగంపై మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తూ... హెచ్ఎల్సీ, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువల పునరుద్ధరణ, మరమ్మత్తులు, నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు సమయానికి సాగునీరు అందించడం ద్వారా పంట దిగుబడులు పెరగడం మాత్రమే కాకుండా రైతుల ఆర్థిక స్థితి కూడా మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి, ప్రతి శాఖ పనితీరును సమీక్షిస్తూ... అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలకు అందించే సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల బారినపడి జీవితాలను కోల్పోవద్దు - ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు.

**ధర్మవరం రూరల్ మార్చి 17 (సీమవార్త):** ధర్మవరం పట్టణం ఎల్. పి సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో నేడు ప్రొహిబిషన్ ౘ ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ధర్మవరం ప్రొహిబిషన్ ౘ ఎక్సైజ్ సి.ఐ చంద్రమణి ,అనంతపురం సి.ఐ హరికృష్ణ ,ఎస్.ఐ చాంద్ బాషా , చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ కొండప్ప , కళాశాల ప్రిన్సిపాల్ డా జి మల్లికార్జున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం సి.ఐ చంద్రమణి మాట్లాడుతూ మారుతున్న సమాజంలో నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని విద్యార్థినులకు సూచించారు. రాష్ట్రంలో 2020 సంవత్సరం నుండి మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టడం జరిగిందని,అందులో భాగంగా ఎక్సైజ్ శాఖ ద్వారా జిల్లాలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతుందన్నారు.సి.ఐ హరికృష్ణ మాట్లాడుతూ జీవితం ఒక బహుమతి అని,





మాదక ద్రవ్యాల కోసం దానిని వృథా చేసుకోవద్దని,తల్లి తల్లిదండ్రులు వ్యయప్రయాసలకు గురై పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఉద్దేశంతో ఉన్నత చదువులు చదివించేందుకు కళాశాలకు పంపుతున్నారని తెలిపారు. అలాగే ఈ డ్రగ్స్ బారిన పడిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి ప్రభుత్వ ఉచిత డి- అడిక్షన్ సెంటర్ కు పంపి వారికి తగిన వైద్యం అందిస్తామన్నారు. ఇతర వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా జి. మల్లికార్జున మాట్లాడుతూ... మాదక ద్రవ్యాలు వినియోగించిన,అమ్మినా,నిల్వ ఉంచినా, రవాణా చేసిన నేరంగా పరిగణింపబడుతుందని దీనికి 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. డ్రగ్స్ బారిన పడి వేలమంది జీవితాలు నాశనం అవుతున్నాయని,ఆర్థికంగా వెనకపడటం జరుగుతుందని తెలిపారు.కొంతమంది యువత తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ బారిన పడి నష్టపోతున్నారన్నారు. చివరలో అధికారులు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు.ఇందుకుగాను కళాశాల యాజమాన్యం హర్షం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వాసన్ సంస్థ ఆధ్వర్యంలో పోషణ వనిత కార్యక్రమం...

**నల్లచెరువు, మర్చి 17 సీమ వార్త న్యూస్...:** నల్లచెరువు మండల పరిధిలోని టీవి పల్లి పంచాయతీ లో సంజీవుపల్లి లో వాసన్ సంస్థ రాయసీమ ఇంచార్జి ఉత్తప్ప ఆదేశాల మేరకు పోషణ వనితలు నిర్వహణలో వారి ఆధ్వర్యంలో చిరు దాన్యాలతో పోషణ వనిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పోషణ వనితలు మాట్లాడుతూ 35 కుటుంబాల నుండి బాలింతలు, గర్భవతులు, రక్తహీనత కలవారు, పోషణ లోపము ఉన్నవారు, థైరాడ్, షుగర్, బిపి, గుండె జబ్బులు ఉన్నారు. శరీరం నొప్పులు ఉన్నవారు. దీర్ఘకాళిక వ్యాధిగ్రస్తులు, లను గుర్తించి వారిని ఎంపిక చేసి ఈ రోజు వారందరిని ఒకచోట సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానుకి గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్క్ లను ఆహ్వాంచడం జరిగిందన్నారు. వారుకుడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. సామ ఉప్మా, కొర్ర పలావు, అలసంద గుగ్గిళ్ళు, సామపెరుగన్నం, మెంతు ఆకుతో పప్పు, రాగిలడ్డు, అరటిపండు తో వంటలు ఏర్పాటు చేశామన్నారు. వీటిని తినడం వల్ల మన శరీరం దృఢత్వం పెరుగుతుందన్నారు. కావున వీటిని తినడానికి అందురు అలవాటు చేసుకోవాలన్నారు. మన పూర్వికులు ఇటువంటి ఆహరం తినడం వల్ల దృడమైన శరీరం కలిగి ఆయుసు వంతులుగా జీవించారన్నారు. చిరుదన్యాలతో వంటకాలు చేసి మందరికి తినే అవకాశం మా వాసన్ సంస్థ మన గ్రామములో మనకు అవకాశం కలిపించారు అని అన్నారు. మన గ్రామములో చిరుధాన్యాలు కావలసిన వారు రైతు అంగడి నుండి తెచ్చి ఇస్తామని పోషణ వనితలు గ్రామ ప్రజలకు తెలియ జేశారు.ఇటువంటి గొప్ప చిరధాన్యాలతో వంటకాలు చేసి మాకు రుచి కరమైన వంటలు తినిపించి నందుకు వాసన్ సంస్థ వారికి ధన్యవాదములు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమానికి పిలిచిన వెంటనే వచ్చి మేము చెప్పిన మాటలు విని, మా కార్యక్రమం దిగ్విజయం చేసినందుకు వాసన్ సంస్థ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోషణ వనితలు సరిత, శ్రావణి, సిసి శీనప్ప, సిఆర్పీ కేదారనాథ్, పురుషోత్తమ నాయుడు వఞఎంపిటిసి, రామకృష్ణ, వెంకటస్వామి, నారాయణప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్, ధనమ్మ, లక్ష్మీదేవి, సరస్వతి, సుజాత, పద్మావతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించండి...

- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళండి
- ఎమ్మెల్యే ఎత్తపనేని కి రిషింగప్ప వినతి

**అనంతపురం, మార్చి 17 ( సీమవార్థ ):** వ్యవసాయ రంగం అనంతరం ప్రజల జీవనోపాధికి ఉపయోగపడే అతిపెద్ద రంగం చేనేత కాగా ఆ రంగం అభివృద్ధిని,నేత కార్మికులు సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప అన్నారు .ఆయన మంగళవారం ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేసి కార్మికులకు రాయితీపై ముడిసరుకు అందచేయాలని కోరారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి



రుషింగప్ప పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే యరపతనేని శ్రీనివాసరావుతో మాట్లాడుతూ చేనేత కార్మికులకు నేతన్న నేస్తం రూ. 25 వేలు ఆర్థికసాయం లేదా ప్రతినెల సెరికల్చరల్ అధికారుల ద్వారా నెలల వెయ్యి నుండి మూడు వేల కు పెంచి పట్టు రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి చేనేత కార్మికులకు పథకాలు అందించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా చేనేత పింఛన్లు ,గతంలో ఉన్న పథకాలు పునరుద్దరింప చేసి కార్మికులకు న్యాయం చేయాలని విన్నవించడం జరిగినది .ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యలు తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేత సంఘం నాయకులు రాఘవేంద్ర తో పాటు పలువురు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## బోయలపల్లెలో... పశువులకు నీటి తొట్టెలు ఏర్పాటు.

**గోరంట్ల మార్చి 17 సీమ వార్త.** మండలంలోని వడిగేపల్లి గ్రామ పంచాయతీ బోయలపల్లె గ్రామశీ లో పశువుల సౌకర్యం నీటి తొట్టె ను నిర్మించినట్లు సర్పంచ్ నరసింహమూర్తి, కార్యదర్శి నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతులు మరియు టీడీపీ నాయకుల సూచన మేరకు ,గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యులు బలిజ రవీంద్ర ప్రత్యేక చొరవ తీసుకొని నిర్మించినట్లు తెలిపారు. ,గ్రామ పంచాయతీ సర్పంచ్ వడిగేపల్లి నరసింహ మూర్తి సహకారము తో 15వ ఆర్థిక సంఘం నిధులతో (అంచనా మొత్తం 63 వేలు రూపాయలు) బోయలు పల్లె గ్రామం లో గల స్మశాన వాటికలో నూతన పశువుల నీటి తొట్టె నిర్మాణం చేపట్టడం తో పాటుగా పైప్లైన్ సౌకర్యం కల్పించి నీటి సౌకర్యం ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.పై పనుల వలన అక్కడ స్మశాన వాటికలో ఉపయోగకరమే కాకుండా ఆ గ్రామశీ లో పశువులకు కూడా నీటి సౌకర్యం కోసం ఆ తొట్టె ఉపయోగకరం.అలాగే గ్రామ ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేయడం జరిగింది.




## నీలకంఠాపురంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

కరపత్రాలు విడుదలచేసినా మాజీ మంత్రి రఘువీరారెడ్డి

27 నుండి మూడు రోజుల పాటు కల్యాణోత్సవం, సామూహిక వివాహాలు.

– భక్తిశ్రద్ధలతో 'తలంబ్రాల' తయారీ కి వడ్లను పంపిణీ చేసిన ఎన్. రఘువీరారెడ్డి





**మడకశిర మార్చి 17 సీమ వార్త:** మండల పరిధిలోని నీలకంఠాపురం లోని దేవస్థానము లో ఈనెల 27, 28, 29 తేదీలలో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణోత్సవం , సామూహిక వివాహ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, మాజీ మంత్రి, సిడబ్ల్యుసి మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు.మంగళవారం నీలకంఠాపురంలో గ్రామస్తులతో కలిసి ఈ వేడుకలకు సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ, మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా 28వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణోత్సవం , సామూహిక వివాహాలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పవిత్ర కార్యానికి ఉపయోగించే తలంబ్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు.

కల్యాణోత్సవం కోసం 'తలంబ్రాలను' సిద్ధం చేసే బాధ్యతను గంగలవాయి పాళ్యం , గోవిందాపురం, పంచాయతీ ప్రజలు భక్తులు స్వయంగా తమ చేతి గోళ్లతో వడ్లను వలిచి బియ్యాన్ని సేకరిస్తారు. ఈ కార్యక్రమం నిమిత్తం గ్రామస్థులకు రఘువీరారెడ్డి స్వయంగా వడ్లను పంపిణీ చేశారు. భక్తులంతా ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్, ఎం జె పి జూనియ ర్ కళాశాల హాస్టలను సందర్శించిన చేసిన తాసిల్దార్

**లేపాక్షి మార్చు 17 సీమ వార్త :**



మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల, జూనియర్ కళాశాల, బిసి బాలికల వసతి గృహాలను మంగళ వారం తాసిల్దార్ సౌజన్య లక్ష్మి సందర్శించారు. హాస్టల్ నందు ప్రస్తుతం గ్యాస్ కొరత కారణంగా సిలిండర్ల స్థితిని హాస్టల్ వార్డెన్ ప్రిన్సిపాల్ లను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం గ్యాస్ కొరత ఉన్నట్లు తెలుస్తోందని పొదు పుగా వాడుకోవాలని హాస్టల్ సిబ్బందికి తాసిల్దార్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనం వడ్డించాలని గ్యాస్ కొరత లేకుండా తగిన చర్యలు చేపడ తామని సూచించారు. ఏమైనా అవసరం సమస్య ఉత్పన్నమైతే తమకు తెలియజేస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్తో పాటు హాస్టల్ వార్డెన్లు, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యా యులు ఇతరులు ఉన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార సరుకులు పంపిణీ



**లేపాక్షి సీమా వార్త :** జాతీయ క్షయ వ్యాధి నివారణలో భాగంగా మంగళవారం కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి రాజ్ కుమార్ చేతుల మీదుగా క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార సరుకులను పంపిణీ చేసినట్లు టీబి సూపర్వైజర్ పి.ఈ పవన్ కుమార్ తెలిపారు. క్షయ రోగులకు సంగు హైటెక్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో పంపిణీ చేయడం జరిగిందని.. అందులో ఆరోగ్యానికి మద్దతుగా కంది బేడలు కోడిగుడ్లు, రాగి పిండి, పెసర బ్యాళ్లు, శనగలు, వేరుశనగ విత్తనాలు, బెల్లం తదితరాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ భాగ్య లక్ష్మి, ఫార్మసిస్ట్ సువర్ణ , ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్న వారిలో ఉన్నారు.

## 27 న కమృద్ధీన్ దర్గా గంధం వేడుకలు.



**పెనుకొండ మార్చి 17 సీమవార్త:** పట్టణ సమీపంలోని గోనిపేట రహదారిలో ఉన్న కమృద్ధీన్ ఆలీ దర్గా గంధం వేడుకలు ఈ నెల 27న నిర్వహించుచున్నట్లు ఎంక్యూఏ గ్లోబల్ ట్రస్ట్ అధినేత కలీముల్లా తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళవారం పీఠాధిపతులతో కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత ను కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు.కార్యక్రమానికి రావడానికి మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు .కార్యక్రమంలో పలువురు పీఠాధిపతులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు.. మత సామరస్యానికి నిదర్శనం.

---సాఫ్ట్వేర్ ఇంజనీర్ తాడిమర్రి దినేష్



**గోరంట్ల మార్చి 15 సీమ వార్త:** గోరంట్ల మండలం బుదిలి గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ తాడిమర్రి దినేష్ , కుమారుడు తాడిమర్రి దేవాన్స్ తండ్రి తాడిమర్రి లోకేష్. వారి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రస్తుతం బెంగళూరులో స్థిరపడి ఉన్న తాడిమర్రి దినేష్ , తన స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు 30 రోజులపాటు ఉపవాస దీక్షను ఎంతో భక్తి, నియమ నిష్ఠలతో పాటిస్తుండగా, వారి ఉపవాస విరమణ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మతాలకు అతీతంగా అందరూ కలిసి పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తాడిమర్రి దినేష్ చేస్తున్న ఈ మంచి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు.

## తిమ్మాపురంలో...రైతన్న కోసం ప్రోగ్రాం

.....పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు మార్చి17( సీమ వార్త):** గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామంలో రైతన్న మీ కోసం ప్రోగ్రాం మండల వ్యవసాయ అధికారి డి. లీనా వసుంధర ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా శాసన సభ్యుడు గుమ్మ నూరు జయరాం, పాల్గొన్న .ఈ కార్యక్రమం ఉద్దేశించి అన్నదాత సుఖీభవ పి. ఎం. కిసాన్ కింద ప్రతి రైతు కుటుంబం కు సంవత్సరానికి 20000/- ఇచ్చారు జరిగింది అని తెలియచేయడం జరిగింది. గ్రామం లో ని రైతులు కుటుం బలకు ప్రతి ఇంటికి తిరిగి రైతు లకు వివరిం చారు జరిగింది. ఎల్నినో ప్రభావం వలన తక్కువ వర్ష పాతం ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉంటా యి కావున రైతులు తక్కువ ఎరువులు పురుగు మందులు వాడుతు బెట్టా పరిస్థితులకు తట్టుకునే పంటలను వేసుకోవాలి అని సూచిం చాడ మైనది.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ , ఈ అంశాలపై రైతులతో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమం కి ఎంపీడీఓ దాసు,,డిప్యూటీ తాసిల్దార్ రాజకుమార్,జడ్పీటీసీ కదిరప్ప , మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్,. లక్ష్మీ దేవి,మండల రూరల్ కన్వీనర్ రామన్న చౌదరి, అజయ్,సర్పంచ్ శ్రీనివాస్ రావు, భార్గవి, విఆర్ఓ సుధాకర్, గ్రామం రైతులు పాల్గొన్నారు

## కొత్త క్యాడర్ కు... "కాషాయ" బూస్ట్.

.... స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి... మన సత్తా చూపిద్దాం, ప్రజా ప్రతినిధులుగా నిలుద్దాం.

....గోరంట్ల లో ప్రశిక్షణ అభియాన్ అవగాహన కార్యక్రమాలు.

.... ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్.

.... మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.





**గోరంట్ల మార్చి 17 సీమ వార్త:** పార్టీలో కొత్తగా చేరిన క్యాడర్కు పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ క్షేత్రస్థాయిలో లక్ష్యసాధన కోసం చేపట్టవలసిన ప్రణాళికల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణం లోని రంగ మహల్ లో బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ అధ్యక్షులు జి ఎం శేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భనగా జిల్లా అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ పండిత్ దీన దయల్ చేసిన సేవలపై వివరించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నిర్వహిస్తున్న ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ కేడర్ తో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నామని పార్టీ క్యాడర్ సైతం సిద్ధంగా ఉండాలని స్థానిక ఎన్నికల్లో బలపడితేనే పార్టీ మరింత పటిష్టమవుతుందని, సీట్ల కేటాయింపులు రాజీ పడే ప్రసక్తే లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ను మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ పూలమాలలు తెలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో బొట్టు శ్రీనివాసులు, జెకె జగన్, గంగాధర్, నాగరాజ్ యాదవ్, షబ్బీర్, కాటేపల్లి నరేష్,లక్ష్మి దేవమ్మ, ముంతాజమ్మ, గంగంపల్లి రాజ, రామాంజణమ్మ, చలం, ఈశ్వర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.




# ధర్మవరంలో చేనేత క్లస్టర్ తో పెను మార్పులు రానున్నాయి - పరిటాల శ్రీ రామ్

- ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలకు న్యాయం చేయాలని శ్రీరామ్ విజ్ఞప్తి





**ధర్మవరం రూరల్ మార్చి 17 సీమవార్త:** ధర్మవరంలో ఏర్పాటు కాబోతున్న చేనేత క్లస్టర్ తో పెనుమార్పులు చూడబోతున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం-బత్తలపల్లి రహదారిలో ఉన్న సీ.ఎన్.బి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ కమిషనర్ రేఖారాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, వందలాది మంత్రి చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా కొత్తదనం, టెక్నాలజీని అందిపుచ్చుకోకపోతే వెనుకబడుతారన్నారు. చేనేత రంగంలో కూడా టెక్నాలజీ బాగా వచ్చిందని.. అయితే అందరికీ చేరలేదన్నారు. మంత్రి సత్యకుమార్ చొరవతో ధర్మవరంకి చేనేత క్లస్టర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ చేనేత క్లస్టర్ అన్నది మగ్గం నేసే వారికి మాత్రమే కాదని.. పట్టుపురుగుల నుంచి పోగులు తీసే దగ్గర నుంచి చీరను విక్రయించే వరకు అందరికీ ఉపయోగపడుతుందన్నారు కొత్తగా కంప్యూటర్ రంగంపై అవగాహన ఉన్న వారికి కూడా ఇక్కడ ఉపాధి దొరుకుతుందన్నారు. అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరూ శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరం అంటే గతంలో హోల్ సేల్ వ్యాపారం మాత్రమే అని అనే వారని.. కానీ ఇప్పుడు రిటైల్ గా కూడా వ్యాపారం పుంజుకుందన్నారు. జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా శుభకార్యాల కోసం చీరలు కొనేందుకు వస్తున్నారన్నారు. ఇది మంచి పరిణామం అన్నారు. ఈ చేనేత క్లస్టర్ వలన ఇది ఇంకా పుంజుకుంటుందన్నారు. దీని వలన ధర్మవరం పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజు ఇక్కడికి వందల మంది రావడం వలన చీరలు ఎలా తయారు చేస్తారన్నది తెలుసుకోవాలనే కుతూహలం కూడా ఉంటుందన్నారు. ఈ రకంగా పర్యాటకంగా కూడా ధర్మవరం అభివృద్ధి చెందుతుందన్నారు. మరోవైపు ఇదే వేదికగా చేనేతలతో కలిసి శ్రీరామ్ మంత్రి సవితకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరంలో చేనేతలు ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు చేనేతల కోసం ముడి పట్టు రాయితీని, అలాగే ఏడాదికి 24వేల రూపాయలు సంక్షేమాన్ని అమలు చేశారన్నారు. అందుకే ఇప్పుడు కూడా ప్రభుత్వం కూడా 25 వేల రూపాయల నేతన్న భరోసా కార్యక్రమాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు. అలాగే వర్షాకాల మందు లోతట్టు ప్రాంతాలలో మగ్గం గుంతల్లో నీరు ఊరి వర్షాకాలం 3 నెలలు పాటు చేనేతలు ఉపాధిని కోల్పోతున్నారన్నారు. గత 2014 - 2019 నందు తెలుగుదేశం ప్రభుత్వం తలపెట్టిన వర్షాకాల భృతిని ఇప్పుడు అమలు చేయాలన్నారు. అలాగే గత 6సంవత్సరాలలో అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న 27 మంది చేనేత కార్మికులకు సంబంధించిన కుటుంబాలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని.. అలాగే కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్లస్టర్ లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధికంగా చేనేతలు ఉన్న ప్రాంతం ధర్మవరం కావున ఎన్.హెచ్.డి.సి సంబంధించిన కార్పొరేషన్ ను ఇక్కడ కొనసాగించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. కచ్చితంగా వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా చూస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్యాంకర్ మోనార్క్.. ఎవరి మాట వినడం లేదు

---- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

---- నిరుద్యోగులకు వట్టి చేతులు

---- స్వయం ఉపాధికి చేయూత వట్టిమాట

---- బ్యాంకర్లు రుణాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో చేరుకోవాలి

---- లక్ష్యసాధనలో అలసత్వం ఉండరాదు

---- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం

----జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురము, మార్చి 17( సీమవార్థ) :** బ్యాంకర్ల ఎప్పుడూ మోనార్క్ లుగానే వ్యవహరిస్తున్నారు. ...ఎవరి మాట వినడం లేదు.. అధికారులు చెపితే సరే అనడం తప్ప ఆదేశాలు అమలుచేయడం లేదు.విధివిధానాలు ఆచరించడం లేదు .పేదల అభ్యున్నతికి, ప్రజల సంక్షేమానికి బ్యాంకర్లు సైతం సామాజిక బాధ్యతగా కొన్ని కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. ఇందుకోసమే బ్యాంకర్లు ఇష్టారాజ్యంగా ఏదో కారణం చూపి చిన్నచిన్న ఖాతాదారులనుండి రూ.10 మొదలు, రూ.150 వరకు ఉన్న డబులలో కత్తెర వేసి తీసుకుంటున్నారు. అన్యాయంగా జమ చేసుకున్న ఈ సొమ్ము గురించి సంజాయిషీ ఇచ్చేవారు కూడా ఉండరు. వాత్సవానికి కేవలం రూ.500 -- 1000 మధ్య బ్యాంకు వ్యవహారాలు వేసుకునే మధ్యతరగతి కుటుంబాలు, చిన్నవ్యపారుల సంఖ్య అధికంగా ఉంది. ఇలాంటి వారు ఖాతాలో ఏమి లేకుండా డబ్బులు విడుదల చేసుకుంటే వాళ్ళ సొమ్ము వాళ్ళు తీసుకున్నా బ్యాంకర్ల దృష్టిలో నేరం..కనీస నిల్వ ఉండాలని చెప్పి ఇలాంటి చిన్న ఖాతాదారుల నుండి వందలకు, వందలు ఖాతానుండి కత్తిరించడం బాధ్యాకరం. ఖాతాలో కనీస నిల్వ పేరుతో జగతదతుడు సొమ్ము దోచుకోవడం మంచిది కాదని కేంద్రం చెప్పినా ఆ ఆదేశం బ్యాంకర్ చెవికి ఎక్కడం లేదు. ఇంకా ఇలాంటి దారుణాలు బ్యాంకులలో జరుగుతున్నాయి.ఎక్కడ లేని సేవలు వెల్లడించి మాత్రమే చేస్తున్నట్లు ప్రతి విషయానికి సేవా రుసుం వసూలి చేస్తూ వినియోగదారుల పాలిట శాపంగా మారుతున్నాయి.ధనవంతులకు మాత్రమే బ్యాంకు సేవలు అందుబాటులో ఉండగా నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయేకరణ చేయడంతో ఈ సేవలు సామాన్యుడికి సైతం అందుబాటులోకి వచ్చాయి.దశాబ్దాలపాటు ప్రజలకు మంచి సేవలు అందించిన బ్యాంకర్లు ఇటీవలి కాలంలో పేదవాడికి ఇబ్బందికరంగా మారాయి.ఉన్నవాడు. ఆర్థికంగా బలపడిన వాడు. రాజకీయంగా పదవులు అనుభవించిన వాడుతూ వాడు మాత్రమే బ్యాంకర్లకు ఆత్మీయుడిగా మారరు. ఇలాంటి వారు దోచుకున్న సొమ్ము డిపాజిట్ల రూపంలో దాచుకుంటున్నారు.ఎవరైనా రుణం కావాలని, స్వయం ఉపాధికి చేయూత ఇవ్వాలని బ్యాంకర్ ను అభ్యర్థిస్తే ఈ విధంగా దోచుకున్న వారు సిఫార్సు చేస్తేనే రుణం ఇస్తున్నారు. ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రత్యేక రుణ మంజూరు శిబిరాలు ఏర్పాట్లు చేసినా ఇదే విధానం బ్యాంకర్ అనుసరిస్తున్నాడు.నిజంగా విద్యావంతుడిగా, మంచి సాంకేతిక పరిజ్ఞానం పొంది ఉత్పతిరంగంలో ముందుకు పొగకడనీ నమ్మకం ఉన్నా శిరోరి లేకపోతే రుణం ఇవ్వడం లేదు. యువత ఆర్థికంగా అభివృద్ధి సాధించింది లేదు.ఎందుకంటే ఇచ్చిన రుణం తిరిగి వస్తుందనే నమ్మకం లేదని బ్యాంకర్లు అంటున్నారు.అయితే వేల కోట్ల ప్రజాధనం పారిశ్రామిక ప్రోత్సాహం పేరుతో రుణాలు తీసుకుని ఎగ్గొట్టిన వారికి నామమాత్రపు రికవరీ పేరుతో ఉదారంగా వ్యవహరిస్తున్నారు.ఇక్కడ దోపిడే జరిగింది ప్రజల సొమ్ము.అయినా పేదలు,నిరుద్యోగులకి చేయూతనిచ్చే విషయంలో బ్యాంకర్ల తీరు మార్చుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులన్నీ కలెక్టర్లకు తెలిసినా తమ విధానాలలో భాగంగా కలెక్టర్లు బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి అనేక విధి విధానాలకు వాటికి తెలియచేస్తున్నారు. ఇసుకనుంటి తైలంబు తీయలేము.నీటి మీద రాతరాయలేము. బ్యాంకర్ల తీరి మార్చలేము.అన్ని తెలిసి మళ్ళీ అనంతపురం జిల్లా కలెక్టర్ మంగళవారం బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశం వివరాలు ఇలా ఉన్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన రుణాల లక్ష్యాలను బ్యాంకర్లు పూర్తిస్థాయిలో ఖచ్చితంగా చేరుకోవాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా సంప్రదింపుల కమిటీ మరియు జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం (డిసెంబర్ 2025 క్వార్టర్)లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ బ్యాంకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల మంజూరులో నిర్లక్ష్యం వహిస్తే వివిధ శాఖల్లో ఉన్న డిపాజిట్లు ఉపసంహరించాల్సి ఉంటుందన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద 2,431 మంది దరఖాస్తులు అందించగా, అందులో 1,116 దరఖాస్తుల మంజూరు కాగా, 851 మందికి 13.29 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరగగా, మరో 913 దరఖాస్తులు రిజెక్ట్ అవగా, 400 మందికి ఇంకా రుణాలు పంపిణీ చేయాల్సినవి బ్యాంకర్ల స్థాయిలో పెండింగ్ ఉన్నాయని, వెంటనే రుణాల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, ఎల్డీఎంలు కలిసి పెండింగ్ దరఖాస్తులకు రుణాల పంపిణీ కోసం దృష్టి పెట్టాలన్నారు.కాగా పైన నివేదికలో తెలిపిన అంకెలు అన్ని కూడా బ్యాంకర్లకు అనుగుణంగా వాటికి మాత్రమే అందిన సేవలు లాగా సామాన్యుడికి అందని సేవలు.

# కటోర దీక్షకులకు... ఇఫ్తార్ విందు..!!

.....ధర్మవరం ముస్లిం, మైనార్టీలకు రంజాన్ ఇఫ్తార్ విందు.

....మదీనా మసీదులో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమం.

....టీడీపీకి ముస్లిం మైనార్టీలు ఇచ్చిన సహకారాన్ని మరువలేం.

....రంజాన్ కి 3రోజుల ముందే ఇమామ్, మౌజన్లకు రూ.45కోట్లు విడుదల చేశారు.

....ముస్లిం మైనారిటీ సోదరులకు పవిత్ర రంజాన్ విందు ఇచ్చిన పరిటాల శ్రీరామ్.

....శ్రీరామ్ తో పాటు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ధర్మవరం జనసేన ఇన్చార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి.





**ధర్మవరం మార్చి 17, సీమ వార్త:** ధర్మవరంలోని ముస్లిం, మైనార్టీలకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. అత్యంత పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శ్రీరామ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రోజు ధర్మవరంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో పరిటాల శ్రీరామ్ తో పాటు ధర్మవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలు, ఉపవాస దీక్షలు ఉన్న వారితో కలిసి శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు స్వయంగా వారికి భోజనం వడ్డిస్తూ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కఠోర ఉపవాస దీక్షలు ఉంటూ సేవా కార్యక్రమాలతో ఈ మాసం అంతా గపడటం రంజాన్ అసలైన ప్రాముఖ్యత అన్నారు. ఇది మనిషిలో క్రమశిక్షణను, ఆహారం విలువను తెలియజేస్తుందన్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. తాను ధర్మవరంకి వచ్చినప్పటినుంచి నా వెంట నడుస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షపాతిగా పని చేస్తున్నారన్నారు. గతంలో ఇమామ్, మౌజన్లకు పెండింగ్ లో ఉన్న రూ.90కోట్ల వేతనాల్ని ఒకసారి విడుదల చేశారన్నారు. ఇప్పుడు మరోసారి 6నెలల వేతనాన్ని రంజాన్ పండుగకు మూడు రోజుల ముందే విడుదల చేశారన్నారు. మొత్తం రూ.45కోట్ల రూపాయలు వారికి పండుగ వేళ అందుతోందన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో రద్దు చేసిన అనేక ముస్లిం మైనారిటీల పథకాల్ని మళ్లీ పునరుద్ధరిస్తున్నారని శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి లు తెలిపారు.

# చేనేతకు కొత్త దిశ మెగా క్లస్టర్..!!

-మొదటిపేజీ తరువాయి

సమస్యలు తనను ఈ రంగంపై లోతుగా అధ్యయనం చేయడానికి ప్రేరేపించాయని తెలిపారు. ధర్మవరం అంటే చేనేత, చేనేత అంటే ధర్మవరం" అనే స్థాయికి ఈ ప్రాంతం ఎదిగిందని, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ధర్మవరం పట్టు చీరలు మన పూర్వీకుల గొప్ప వారసత్వానికి ప్రతీక అని కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్లూమ్ మెగా క్లస్టర్‌ను ధర్మవరానికి తీసుకురావడం తనకు ఒక బాధ్యతగా భావించి, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, సహకారంతో ఈ ప్రాజెక్టును సాధించడం ఒక కీలక విజయమని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం స్థలం సేకరణలో ఎదురైన సవాళ్లను వివరించి, అనేక ప్రాంతాలు పరిశీలించిన తరువాత మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎంపిక చేసి, ముఖ్యమంత్రి గారు మరియు సంబంధిత మంత్రులు, అధికారుల సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతం చేశాం అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కి, రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవితకి, టెక్స్టైల్ కమిషనర్ రేఖారాణి కి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుమారు ?40 కోట్ల కేంద్ర నిధులతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును మాస్టర్ వీవర్స్ భాగస్వామ్యంతో ?100 కోట్ల స్థాయికి విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మెగా క్లస్టర్ ద్వారా ఆధునిక టెక్నాలజీ, డిజైనింగ్ సదుపాయాలు, జాక్వార్డ్ వ్యవస్థలు, అలాగే పర్యావరణానికి అనుకూలంగా జీరో లిక్విడ్ డిస్చార్జ్ విధానంతో ఆధునిక డైయింగ్ యూనిట్ వంటి అన్ని సౌకర్యాలను ఒకే చోట అందించనున్నామని వివరించారు. దీని ద్వారా నేయర్ల ఉత్పాదకత పెరగడంతో పాటు వారి ఆదాయం 25--30 శాతం వరకు పెరుగుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ధర్మవరం చీరలు ఇతర ప్రాంతాల పేరుతో మార్కెట్లోకి వెళ్లిన పరిస్థితిని మార్చి, ధర్మవరం సిల్క్ అనే బ్రాండ్‌ను బలోపేతం చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడం తమ లక్ష్యమని మంత్రి గారు



పేర్కొన్నారు. ధర్మవరం చేనేతకు దేశవ్యాప్తంగా పెరుగుతున్న గుర్తింపును ప్రస్తావిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ గారు సహా పలువురు ప్రముఖులు ధర్మవరం పట్టు చీరలను ప్రశంసించారని తెలిపారు. అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠలో ధర్మవరం పట్టు వినియోగం, తిరుమల శ్రీవారి సాలువాల ఆర్డర్లు స్థానిక నేతన్నలకు రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. అదేవిధంగా ధర్మవరం నాగరాజ్ వంటి నేతన్నల ప్రతిభ దేశవ్యాప్తంగా చేనేత రంగానికి మరింత గౌరవాన్ని తీసుకువస్తోందని కొనియాడారు. ఇక ధర్మవరం సమగ్ర అభివృద్ధిలో భాగంగా ?70 కోట్ల వ్యయంతో రేగాటిపల్లె సమీపంలో ఆయుర్వేద మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా ధర్మవరం ఆర్థికాభివృద్ధికి, చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే మహత్తర ఉద్యమమని ఆయన స్పష్టం చేశారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసి నేతన్నల జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై సూచనలు అందించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు పిలుపునిచ్చారు.

ఇదే సందర్భంగా రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నేతన్నల ఆరోగ్య రక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీలో ప్రాధాన్యతనివ్వనున్నట్లు పేర్కొంటూ, త్వరలోనే "నేతన్న భరోసా" పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామని వెల్లడించారు. ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను సుమారు ?38 కోట్లకు పైగా నిధులతో ఏర్పాటు చేసి, ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ క్లస్టర్ ఏర్పాటుతో సుమారు 8 వేల మంది మహిళలకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాత్ర కీలకమని ప్రత్యేకంగా కొనియాడారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీ నుండి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రకటిస్తూ, మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనివల్ల వారికి సంవత్సరానికి గణనీయమైన ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్లు అందిస్తున్నామని, థ్రిఫ్ట్ ఫండ్ నిధులు విడుదల చేయడంతో పాటు చేనేత సహకార సంఘాల బకాయిలను కూడా చెల్లిస్తున్నామని వెల్లడించారు. చేనేత ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, బజార్లు నిర్వహిస్తున్నామని, 90 శాతం సబ్సిడీపై స్టాండ్ లూమ్స్ అందజేస్తున్నామని తెలిపారు. ధర్మవరంలో చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆప్కో షోరూమ్ ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.ముగింపుగా, ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరం చేనేత రంగానికి కొత్త దిశను చూపించడంతో పాటు నేయర్ల జీవనోపాధిని మెరుగుపరచే కీలక అడుగుగా నిలుస్తుందని, ప్రభుత్వం చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జౌళి శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్త నుంచి... లక్షల "పైసా వసూల్"..,!!

-మొదటిపేజీ తరువాయి

ఆ పారిశ్రామిక వద్దకు వెళ్లి లక్షలు తీసుకున్న వ్యక్తి పేరు రాబట్టడానికి విశ్వ ప్రయత్నం చేస్తే ఆ వ్యక్తి ఆ పేరు చెప్పడానికి నిరాకరిస్తూ సమయం సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా ఆ పేరును వెల్లడిస్తానని చెప్పినట్లు సమాచారం. ఏది ఏమైనా గుట్టు చప్పుడు కాకుండా జరిగిన లక్షల వ్యవహారం ఆలస్యంగా బయటికి రావడంతో మద్యం వ్యాపారుల మధ్య మనస్థాపాలు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు మద్యం వ్యాపారంలో మాకు భాగాలు ఉన్నాయని ఈ లక్షల చేతి మార్పిడి వ్యవహారం మాకు తెలియదని పలువురు గుసగుసలాడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెడితే ఊరుకోను... ఓ ఎంపీ.**

ఇటీవల జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఓ ఎంపీ మాట్లాడుతూ పారిశ్రామికవేత్తలను ఇబ్బంది పెట్టే విధంగా భయభ్రాంతులకు గురిచేస్తూ లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారం నా వరకు వచ్చిందని అలాంటివి జరిగితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఇలాంటి వ్యవహారం ఇలాగే కొనసాగితే బాధిత పారిశ్రామికవేత్తల తరఫున నేను అండగా ఉంటానని ఆ విషయాన్ని ఎందాకైనా తీసుకెళ్తానని బహిరంగంగా ఆ సమావేశంలో ఆయన హెచ్చరించడం ఒక దశలో తీవ్ర చర్చకు దారి తీసింది.

**మూడు పువ్వులు ఆరు కాయలుగా... బెల్ట్ షాపులు...**

అయితే మరోవైపు మద్యం వ్యాపారం కోసం లైసెన్స్ లు తెచ్చుకున్న వ్యక్తులు ఒక షాపుకు 100 బెల్టు షాపులు అనధికారికంగా నడుపుతూ నెల నెల లక్షలు జేబులు నింపుకుంటూ అది చాలదు అన్నట్టుగా వెనుకబడ్డ ప్రాంతంలో ఎవరైనా వ్యాపారులు వచ్చి ఈ ప్రాంతంలో లేని వ్యాపారాన్ని తీసుకొచ్చి లైసెన్సులు పొంది నడిపితే వారిపై జులుం చలాఇస్తూ ముడుపులు తీసుకొని సత్య హరిచంద్రుడు లాగా వ్యవహరిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని కొందరు మందుబాబులు చెవులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి ప్రతి పలికి రెండు బెల్ట్ షాపులోనే విధంగా వ్యాపారం కొనసాగిస్తున్నారని అతి ముఖ్యమైన నేషనల్ హైవే ప్రాంతాల్లో సైతం విచ్చలవిడిగా మందు వ్యాపారాలు జరుగుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే కుటుంబ ప్రభుత్వం ఎక్కడ ఎవరు బెల్ట్ షాపులు నడపరాదని బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ కింద స్థాయి కూటమినేతలు ధనార్జనే లక్ష్యంగా ఇస్తారాజ్యంగా బెల్ట్ షాపులు నడుపుతున్నారని అందుకు సంబంధించి సంబంధిత అధికారుల సైతం ముడుపులకు బానిసయ్యారని మరోవైపు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ప్రభుత్వ పాలనకు విరుద్ధంగా ఉంటూ చెడ్డ పేరు తెచ్చే పరిస్థితి వస్తుందని పలువురు కూటమి నాయకులే చర్చించుకుంటున్నారు.

# పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలి

## ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి? ఎందుకు చెప్పాలి.. అసెంబ్లీలో నిలదీసిన కేటీఆర్



**హైదరాబాద్ :** పాలకులు ప్రజలకు ఇచ్చిన మాటను నెలబెట్టుకోవాలని కేటీఆర్ తెలిపారు. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగం, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి విలువ ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ప్రాధాన్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. కానీ గవర్నర్ ప్రసంగానికి విలువ లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ఎవరు ధన్యవాదాలు చెప్పాలి.. ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు ఎవరు ధన్యవాదాలు చెప్పాలని నిలదీశారు. గ్యారంటీ కార్డులను భద్రపరచుకోవాలని చెప్పి మోసం చేయలేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు ఎక్కడ దాచిపెట్టాలో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సంతకం చేసిన ఫైల్ ఏమైందని అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ నిలదీశారు. కీలకమైన ఆ ఫైల్ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. మాయమైన ఫైల్ కోసం సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తుల విలువ జీరో చేసింది ఎవరని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు జీరో వాల్యూ ఉందని అన్నారు. వంద రోజుల్లోనే గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నించారు. తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అన్న మాట ఏమైందని అడిగారు. సీఎం తొలి సంతకం చేసిన ఫైల్‌కు జీరో వాల్యూ ఉందని విమర్శించారు. విశ్వసనీయత కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జీరో వాల్యూ అని వ్యాఖ్యానించారు. రెండున్నరేండ్లలో రెండున్నర లక్షలు అందుకున్న కుటుంబాన్ని చూపించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని అడిగారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అన్నారు.. ఏమైందని నిలదీశారు. గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని మండిపడ్డారు. గ్యారంటీలు, హామీల అమలు విషయంలో ఎందుకింత నిర్లక్ష్యమని కేటీఆర్ ప్రశ్నించారు.కేసీఆర్ పదేండ్ల పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని నిండు సభలో ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పలేదా అని అడిగారు. పదే పదే అబద్ధాలు వల్లె వేస్తే లాభం ఎవరికి అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరనింద ఆత్మస్తుతి మానుకోవాలని హితవుపలికారు. మోసాల కాలంలో నిజాలు చెప్పడమే అతి పెద్ద విప్లవం కాదా అని వ్యాఖ్యానించారు.

## జిల్లాలో నేటి నుండి 65 కేంద్రాల్లో ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలు

**బళ్లారి, మార్చి 17 సీమ వార్త:** రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే, జిల్లాలో కూడా రేపటి నుండి 65 పరీక్షా కేంద్రాల్లో ఎస్ ఎస్ ఎల్ సి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల్లో క్రమశిక్షణను పాటించేలా చూడటానికి మరియు కాపీలు నివారించడానికి 803 సీసీ కెమెరాలను అమర్చారు. జిల్లాలోని 149 పాఠశాలలకు చెందిన 23,271 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయడానికి నమోదు చేసుకున్నారు. ఈ విద్యార్థులలో 62 శాతం మంది ముందస్తు సన్నాహక పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.



పరీక్షల పట్ల విద్యార్థులు భయపడకూడదని జిల్లా కలెక్టర్ నాగేంద్ర ప్రసాద్ సూచించారు. పరీక్షల నిర్వహణను మెరుగుపరచడానికి తాము అనేక చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. విద్యార్థులకు రాత సాధన చేయించామని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నపత్రాలను తరలించే వాహనంలో జిపిఎస్ పరికరాలను అమర్చుతున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వెలుపల, ప్రధానోపాధ్యాయుల గదుల్లో కూడా సీసీ కెమెరాలను అమర్చుతున్నట్లు జిల్లా పరిషత్ జడ్పీ సీఈవో మహమ్మద్ హారీస్ సుమేర్ తెలిపారు. తాము నిర్వహించిన సన్నాహక పరీక్షను కూడా కఠినంగా నిర్వహించామని, దీని ఫలితంగా విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున, వారి కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. హాస్టళ్లలో వార్డెన్లు కూడా విద్యార్థులకు తరగతులు బోధించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంవత్సరం పరీక్షా ఫలితాలు మెరుగుపడతాయని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మైనార్టీలతో....నా అనుబంధం మరువరానిది..!!





-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. మంత్రి సవిత మాట్లాడుతూ, గత 7 సంవత్సరాలుగా పెనుకొండ పట్టణంలో రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది ఇఫ్తార్ విందును కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు. అదేవిదంగా పెనుకొండ లో కబరాస్తా తో పాటు షాదీ మహల్ ని కూడా అభివృద్ధి చేశామన్నారు ,.రంజాన్ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది. ఈ మాసంలో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉంటారు. ప్రార్థనలు, ఖురాన్ పఠనం, దానధర్మాలు చేస్తారు. రంజాన్ మాసం కేవలం ఉపవాసానికి మాత్రమే పరిమితం కాకుండా, మనోవికాసం, సహనశక్తి, ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుంది. అల్లా క్షమాగుణశీలి, కరుణామయుడు. ఈ మాసంలో చేసిన ప్రార్థనలు, మంచి పనులు విశేష ఫలితాలను ఇస్తాయని విశ్వాసం.రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తోంది. ముస్లింల ఆర్థిక, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇమామ్‌లకు రూ.5,000, మౌజామ్ లకు రూ.10,000 చొప్పున గౌరవ వేతనాలు అందిస్తున్నారు. హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం, మైనార్టీ మహిళలకు ఉచిత కుట్టు యంత్రాల పంపిణీ, ఉపాధి కల్పన, మసీదుల నిర్వహణ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందని తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి జిల్లాలో ఇఫ్తార్ విందుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించిందని చెప్పారు. రంజాన్ మాసం సేవాభావం, పరస్పర సహకారం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఇంటిలో శాంతి, సంతోషం, ఐక్యత నెలకొనాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. విద్య, ఉపాధి అవకాశాలు, మత పెద్దలకు గౌరవ వేతనాలు వంటి పథకాల ద్వారా ముస్లిం సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఇమామ్‌లు, ముయజ్జిన్‌ల గౌరవ వేతనాల కోసం రూ.45 కోట్లను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఇటీవల ఇఫ్తార్ విందులో ప్రకటించి, వెంటనే నిధులు విడుదల చేసిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఇది ముస్లిం మైనార్టీల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మా పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చింది

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో 750 మంది పేదల ఇండ్లను కూలగొట్టిన అరాచక కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డా. విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చిందని జాగృతి అధినేత కవిత అన్నారు. ఇండ్లు కూల్చేసిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని ప్రకటించింది.. ప్రజా పోరాటాలు తప్పక విజయం సాధిస్తాయనే విషయం నిరూపితమైంది. 750 మంది ఇండ్లు కూల్చివేసి కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇవ్వడంతో మిగతా బాధితుల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిందనే భావన వారిలో నెలకొన్నదని అన్నారు. పట్టాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ప్రతి బాధితుడికి న్యాయం జరగాలనే లక్ష్యంగా వెలుగుమట్ల బాధితుల కోసం నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేశాము. రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వంలోని నిజ నిర్ధారణ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, జర్నలిస్టులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉంది. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వం వెంటబడుతుంది. నిజ నిర్ధారణ కమిటీకి ప్రభుత్వం, ప్రభుత్వాధికారులు సంపూర్ణంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. .